సమయమివ్వండి... సందేహాలు నివృత్తి చేస్తాం

- గవర్నర్‌కు మంత్రి సబిత విజ్ఞప్తి
- రాజ్‌భవన్‌కు వస్తామంటూ సమాచారం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు విషయంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో బుధవారం ఆమె ఇష్టాగోష్టిగా మాట్లాడారు. విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు ఏర్పాటు విషయంలో కొన్ని సందేహాలను లేవనెత్తుతూ రాజ్‌భవన్ నుంచి ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ వచ్చిందని వివరించారు. దీనిపై రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిసి సందేహాలను నివృత్తి చేయాలంటూ ప్రభుత్వం నుంచి తనకు ఆదేశాలు అందాయన్నారు. అందువల్ల గవర్నర్ సమయం ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేశామని అన్నారు. సమయం ఇవ్వగానే రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలుస్తామన్నారు. ఆ బిల్లుకు సంబంధించి ప్రభుత్వపరమైన అంశాలతో పాటు న్యాయపరమైన సందేహాలను, ఇతర అంశాలపై వివరణిస్తామన్నారు. ఆమె వెంట విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, ఇతర అధిఆరులు సైతం సిద్ధమయ్యారు. రోజంతా ఎదురుచూసినా గవర్నర్ కార్యాలయం నుంచి ఎలాంటి పిలుపు అందకపోవడం గమనార్హం.

యుజిసి నిబంధనలకు లోబడే బోర్డు

మరోవైపు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) నిబంధనలకు లోబడే విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం రూపొందించినట్టు ఓ ఉన్నతాధికారి చెప్పారు. యుజిసితోపాటు అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఎఐసిటిఇ) వంటి వివిధ సంస్థల మార్గదర్శకాలను పాటిస్తామంటూ ఆ బిల్లులో పొందుపర్చామని వివరించారు. ఇంకోవైపు విశ్వవిద్యాలయాల్లో నియామకాలకు సంబంధించిన కమిటీకి వైస్ చాన్సలర్ (విసి) చైర్మెన్‌గా వ్యవహరిస్తారని అన్నారు. యుజిసి నిబంధనలను ఉల్లంఘించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మరోవైపు బీహార్‌తో పాటు జార్ఖండ్‌లో విశ్వవిద్యాలయాల నియామకాలకు బోర్డు ఎప్పటి నుంచో పనిచేస్తోందని చెప్పారు. ఒడిశాలో వర్సిటీ సిబ్బందిని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేస్తున్నారని వివరించారు. ఉత్తర ప్రదేశ్‌లో వర్సిటీ అధ్యాపకుల నియామకాలకు రాతపరీక్షను నిర్వహిస్తున్నారని అన్నారు. అవినీతికి తావులేకుండా తెలంగాణలో బిల్లును రూపొందించినట్టు చెప్పారు. బిల్లులో ఉన్న అంశాలపై గవర్నర్‌కు ఉన్న సందేహాలను ఇప్పటికే కొన్ని నివృత్తి చేశామన్నారు.

నిజాం కాలేజీ విద్యార్థులకు న్యాయం చేస్తాం

నిజాం కళాశాల హాస్టల్ వివాదంపై ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్‌తో విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ విద్యార్థులకు సంబంధించిన హాస్టల్ సమస్యను పరిష్కరించే బాధ్యతను నవీన్ మిట్టల్‌కు అప్పగించారు. ఆ కాలేజీ ప్రిన్సిపల్‌తో మాట్లాడుతున్నామని మంత్రి తెలిపారు. అక్కడ చదువుతున్న అమ్మాయిలను పిలిచి మాట్లాడి న్యాయం చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దని కోరారు.

కేంద్ర సాయుధ బలగాల్లో కానిస్టేబుల్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ అలోక్ కుమార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర సాయుధ పోలీసు బలగాలైన బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్, ఐటిబిపి, ఎస్ఎస్‌బి, ఎస్ఎస్ఎఫ్.. వంటి విభాగాల్లో కానిస్టేబుల్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా నిరుద్యోగ యువతకు బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె అలోక్ కుమార్ సూచించారు. మొత్తం 24,369 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైందని, దరఖాస్తు చేసుకునేందుకు నవంబర్ 30 వరకు గడువు ఉందని తెలిపారు. ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యేల బేరసారాల కేసు...

సివి ఆనంద్ నేతృత్వంలో 'సిట్' ఏర్పాటు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో బేరసారాలు కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే ఎత్తివేయడంతో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. కేసు తీవ్రతతో పాటు ప్రముఖుల ప్రమేయం ఉన్నందున అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు జరగాల్సి ఉందని, అందుకు నిపుణత, సామర్థ్యం కలిగిన అధికారులను నియమించాలని డిజిపి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐపిఎస్ అధికారి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు చేసింది. ఈ బృందంలో నల్గొండ ఎస్‌పి రెమా రాజేశ్వరి, సైబరాబాద్ నేర విభాగం డిసిపి కల్మేశ్వర్, నారాయణపేట ఎస్‌పి వెంకటేశ్వర్లు, రాజేంద్రనగర్ ఎసిపి గంగాధర్, శంషాబాద్ డిసిపి జదీశ్వర్‌రెడ్డి, మొయినాబాద్ సిఐ లక్ష్మి రెడ్డి సభ్యులుగా నియమించారు. కేసు విచారణకు అవసరమైతే ఇతర అధికారుల సేవలను కూడా వినియోగించుకోవచ్చని హోం శాఖ కార్యదర్శి బుధవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎస్‌బిఐ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-హైదరాబాద్

ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మిశ్రా

ఆల్ ఇండియా ఎస్‌బిఐ ఇంటర్ సర్కిల్ టెబుల్ టెన్నిస్ టోర్నమెంట్ బుధవారం లాంఛనంగా ప్రారంభమైంది. ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో నగరంలోని కోట్ల విజయ భాస్కర రెడ్డి ఇండోర్ స్టేడియంలో నవంబర్ 12 వరకు ఈ ఆటలు జరగనున్నాయి. కాగా.. ఈ ఆటలను ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ ఎన్‌డబ్ల్యు 2 జిఎం దేబాసిస్ మిశ్రా లాంఛనంగా ప్రారంభించారు. దేశంలోని 16 సర్కిళ్లల్లోని 160 మంది ఆగగాళ్లు ఈ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్నారు. స్త్రీ, పురుష విభాగాల్లో సింగిల్, డబుల్స్ కేటగిరీల్లో టెన్నిస్ పోటీలు జరగనున్నాయి. ప్రారంభోత్సవంలో పలువురు అధికారులతో పాటు బ్యాంకింగ్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రేమను మరిచిపోలేక.. ప్రియుడు, వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

యువతీ యువకుడు ప్రేమించుకున్నారు.. కానీ ఆమెకు కుటుంబీకులు మరొకరితో పెళ్లి చేశారు.. ప్రేమను మరిచిపోలేక ప్రియుడు, వివాహిత రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన బుధవారం యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల పరిధిలోని బాహుపేట గ్రామ పరిధిలో జరిగింది. స్థానికులు, రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన ఉడుతల గణేష్ (25), నలంద (23) ప్రేమించుకున్నారు. వారి పెండ్లికి పెద్దలు అడ్డుపడ్డారు. మూడేండ్ల కిందట నలందకు యాదగిరిగిట్టకు చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. అయితే, గణేష్, నలంద తమ ప్రేమను మరిచిపోలేకపోయారు. దాంతో ఇద్దరూ మంగళవారం ఇండ్ల నుంచి బయటకు వెళ్లిపోయారు. మంగళవారం రాత్రి ఉద్యోగం నుంచి ఇంటికి వచ్చేసరికి నలంద ఇంట్లో లేకపోవడంతో ఆమె భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం ఉదయం 2.30 సమయంలో గణేష్, నలంద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్టు రైల్వే పోలీసులు గుర్తించారు. స్థానిక పోలీసులకు సమాచారం అందించి మృతదేహాలను భువనగిరి ఆస్పత్రికి తరలించారు.

రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జగిత్యాల జిల్లా మాల్యాల మండలంలోని మద్దట్ల గ్రామానికి చెందిన ఓ రైతు మంగళవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్దట్ల గ్రామానికి చెందిన పోతాని రాయమల్లు(47) తన రెండెకరాలతోపాటు మరో కొంత భూమిని కౌలు తీసుకుని వ్యవసాయం చేశారు. పెట్టుబడితో పాటు కుటుంబ అవసరాలకు అప్పు తేవడంతో అది వడ్డీలతో కలిపి రూ.ఆరు లక్షల వరకు అయింది. పైరుకు తెగుళ్లు సోకి ధాన్యం దిగుబడి తగ్గింది. దీంతో అప్పు ఎలా తీర్చాలో తెలియక రాయమల్లు తీవ్ర మనస్తాపం చెందాడు. మంగళవారం రాత్రి పొలం వద్ద బర్రెలకు మేత వేసేందుకని వెళ్లి తిరిగి రాలేదు. తెల్లవారిన కుటుంబ సభ్యులు వెళ్లేసరికే చెట్టుకు వేలాడుతూ విగత జీవిగా కనిపించాడు. భార్య మల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

I.A. NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT:: MEDCHAL
I.A No. 167 of 2019
IN
O.S.No.576 of 2015
Between:
Bucchammagari Janabai ... Petitioner/Plaintiff
And
Durgam Venkataswamy and others ... Respondents/Defendants
To
1. Bandi Balamani W/o Shekar Goud, Aged 51 years, Occ: Housewife, R/o 1-22/1, Girmapur village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.42)
2. R. Aruna W/o R. Ramulu, Aged 45 years, Occ: Housewife, R/o 1-11-293/2, Baghavanthapur, Prakash Nagar, Begumpet, Hyderabad. (Respondent No.43)
3. Attelly Venkatesh S/o Late Balraj. Aged 40 years, Occ: Agriculture, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.44)
4. Attelly Varamma W/o Late Attelly Narsing Rao. Aged 45 years, Occ: Housewife, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.45)
5. Attelly Bhargav S/o Late Attelly Narsing Rao. Aged 21 years, Occ: Student, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.46)
6. Attelly Sirisha D/o Late Attelly Narsing Rao. Aged 19 years, Occ: Student, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.47)
... Respondents/proposed Defendant No.42 to 47

WHEREAS the Petitioner/plaintiff has filed the above suit for Partition and Separate Possession in respect of the Suit Schedule Property and above I.A under Order XXII rule 9 r/w section 151 of C.P.C against you and others, and as you evading service of above I.A Notices in the above suit addressed to you. Therefore, please take notice that I.A No. 167 of 2019 in O.S.No.576 of 2015 is now stands posted to 21/11/2022 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.
(By order OF THE COURT)
T. SHIVA KUMAR
Advocate
Off : Flat No. 105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Besaid Medchal Court Complex, Medchal-Municipaty, Medchal, Malkajgiri.

I.A. NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
I.A No. 166 of 2019
IN
O.S.No.576 of 2015
Between:
Bucchammagari Janabai ...Petitioner/Plaintiff
And
Durgam Venkataswamy and others ...Respondents/Defendants
To
1. Yenagandla Krishna Goud S/o Late Y.Dasharatha, Aged 45 years, Occ: Pvt. Employee, R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.35)
2. Yenagandla Srinivas Goud S/o Late Y.Dasharatha, Aged 43 years, Occ: Pvt. Employee,R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.36)
3. Yenagandla Renuka W/o Late Y. Prasad Goud. Aged 32 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.37)
4.Yenagandla Vikas S/o Late Y. Prasad Goud. Aged 8 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad. (Respondent No.38)
Rep. by his mother Yenagandla Renuka W/o Late Y. Prasad Goud. Aged 32 years, Occ: Housewife, R/o 8-3-228-1280,Jawahernagar, Earragadda, Hyderabad.
5. Yenagandla Swetha W/o Late Y. Devender Goud. Aged 37 years, Occ: Housewife,R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.39)
6. Yenagandla Vishal S/o Late Y. Devender Goud. Aged 8 years, Occ: Student,R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.40)
7. Yenagandla Vyshali D/o Late Y. Devender Goud. Aged 6 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.41)
Respondent No.40 & 41Rep. by their mother Yenagandla Swetha W/o Late Y. Devender Goud. Aged 37 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawaharnagar, Earragadda, Hyderabad.
... Respondents/Proposed Defendants 35 to 41

WHEREAS the Petitioner/plaintiff has filed the above suit for Partition and Separate Possession in respect of the Suit Schedule Property and above I.A is filed under Order XXII rule 9 r/w section 151 of C.P.C, as the above application is filed to add you as the Defendants in the above suit, and as you evading service of above I.A Notices in the above application addressed to you. Therefore, please take notice that I.A No. 166 of 2019 in O.S.No.576 of 2015 is now stands posted to 21/11/2022 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.
(By order OF THE COURT)
T. SHIVA KUMAR
Advocate
Off : Flat No. 105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Besaid Medchal Court Complex, Medchal-Municipaty, Medchal, Malkajgiri.

NAME CHANGE

I, **SRAVANTI GOTTUMUKKALA**, R/O H.NO 6-39, UPPARPALLY, SHAMIRPET, CYBERABAD, MEDCHAL - 500078, TS. Changed my name as **SRAVANTI YAVANAMANDA** W/O **VENKATA RAMA KRISHNA VERMA MANTHENA**

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఏలూరు

ఓ.ఎస్. నెం. 405/2019

వాదులు: నూకల శారద మరియు వగైరా
మరియు
ప్రతివాదులు: నూకల రుక్మానందరావు మరియు వగైరా

8వ ప్రతివాది: 1. బసవ శంకరబాబు, ఫ్లాట్ నెం.10, గాయత్రీ గార్డెన్స్, బాలాజీ హిల్స్, నిజాంపేట, హైదరాబాద్.
9వ ప్రతివాది: 2. బసవ వంశి, తండ్రి: శంకరబాబు, ఫ్లాట్ నెం.10, గాయత్రీ గార్డెన్స్, బాలాజీ హిల్స్, నిజాంపేట, హైదరాబాద్.
10వ ప్రతివాది: 3. బసవ కళ్యాణ్, తండ్రి: శంకరబాబు, ఫ్లాట్ నెం.10, గాయత్రీ గార్డెన్స్, బాలాజీ హిల్స్, నిజాంపేట, హైదరాబాద్.

పై నంబరు గల దావా గ్రంధము నందు మీ హాజరు నిమిత్తము సమన్లు మీ అడ్రసునకు అనేక పర్యాయములు కోర్టు ద్వారాను, రిజిస్టర్ పోస్టు ద్వారానూ పంపించననూ, వాటిని మీరు అందుకొని ఉండుటలేదు. అందువలన మీరు **ది. 24-11-2022వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ వాదనలు తెలియపరచుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షములో సదరు దావాను తీర్మానించెదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

గోలి ఉమాశంకర్
వాది తరపు న్యాయవాది, ఏలూరు
ఏలూరు సెల్: 9440186610
తేది:09-11-22 9441791956

I.A. NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT : MEDCHAL
I.A No. 525 of 2015
IN
O.S.No.443 of 2015
Between:
Dasari Eshwaraiah ... Petitioner/Plaintiff
And
M/S Nagarjuna Constructions Company LTD. ...Respondents/Defendants
To
M/S. Vijaya Bank (Bank of Baroda), Somajiguda Branch, Office at H.No.6/3/652, Opp. CE Office PWD, Erramanzil, Somaliguda, Hyderabad. 500 082
... Respondent No.4/Proposed Defendant 4

WHEREAS the plaintiff has filed the above suit for Mandatory injunction in respect of the suit schedule property, and the above I.A.No.525 of 2015 is filed for impleading you and another in the above suit, as you evading service of above I.A Notices in the above suit addressed to you the Hon'ble Court was pleased to order substitute service by way of this publication. Therefore, please take notice of I.A No. 525 of 2015 in O.S.No.443 of 2015 is now stands posted to 30/11/2022 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.
(By order OF THE COURT)
T. SHIVA KUMAR
Advocate
Off : Flat No. 105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Besaid Medchal Court Complex, Medchal-Municipaty, Medchal, Malkajgiri.

I.A. NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
I.A No. 173 of 2019
IN
O.S.No.576 of 2015
Between:
Bucchammagari Janabai ... Petitioner/Plaintiff
And
Durgam Venkataswamy and others ... Respondents/Defendants
To
1. Yenagandla Renuka W/o Late Y. Prasad Goud.Aged 32 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.37)
2. Yenagandla Vikas S/o Late Y. Prasad Goud. Aged 8 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.38)
Rep. by his mother Yenagandla Renuka W/o Late Y. Prasad Goud. Aged 32 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad.
... Respondents/Proposed Defendants 37 to 38

WHEREAS the Petitioner/plaintiff has filed the above suit for Partition and Separate Possession in respect of the Suit Schedule Property and above I.A is filed under Order XXXII Rule 3 r/w section 151 of C.P.C against you and others, and as you evading service of above I.A Notices in the above suit addressed to you. Therefore, please take notice that I.A No. 172 of 2019 in O.S.No.576 of 2015 is now stands posted to 21/11/2022 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.
(By order OF THE COURT)
T. SHIVA KUMAR
Advocate
Off : Flat No. 105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Besaid Medchal Court Complex, Medchal-Municipaty, Medchal, Malkajgiri.

I.A. NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
I.A No. 172 of 2019
IN
O.S.No.576 of 2015
Between:
Bucchammagari Janabai ... Petitioner/Plaintiff
And
Durgam Venkataswamy and others ... Respondents/Defendants
To
1. Yenagandla Swetha W/o Late Y. Devender Goud. Aged 37 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.39)
2.Yenagandla Vishal S/o Late Y. Devender Goud. Aged 8 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.40)
Rep. by his mother Yenagandla Renuka W/o Late Y. Prasad Goud. Aged 32 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad.
3.Yenagandla Vyshali D/o Late Y. Devender Goud. Aged 6 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.41)
Respondent No.40 & 41Rep. by their mother Yenagandla Swetha W/o Late Y. Devender Goud. Aged 37 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawaharnagar, Earragadda, Hyderabad.
...Respondents/Proposed Defendants 39 to 41

WHEREAS the Petitioner/plaintiff has filed the above suit for Partition and Separate Possession in respect of the Suit Schedule Property and above I.A under Order XXXII Rule 3 r/w section 151 of C.P.C against you and others, and as you evading service of above I.A Notices in the above suit addressed to you. Therefore, please take notice that I.A No. 172 of 2019 in O.S.No.576 of 2015 is now stands posted to 21/11/2022 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.
(By order OF THE COURT)
T. SHIVA KUMAR
Advocate
Off : Flat No. 105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Besaid Medchal Court Complex, Medchal-Municipaty, Medchal, Malkajgiri.

I.A. NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
I.A No. 170 of 2019
IN
O.S.No.576 of 2015
Between:
Bucchammagari Janabai ... Petitioner/Plaintiff
And
Durgam Venkataswamy and others ... Respondents/Defendants
To
1. Bandi Balamani W/o Shekar Goud, Aged 51 years, Occ: Housewife, R/o 1-22/1, Girmapur village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.42)
2. R. Aruna W/o R. Ramulu, Aged 45 years, Occ: Housewife, R/o 1-11-293/2, Baghavanthapur, Prakash Nagar, Begumpet, Hyderabad. (Respondent No.43)
3. Attelly Venkatesh S/o Late Balraj. Aged 40 years, Occ: Agriculture, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.44)
4. Attelly Varamma W/o Late Attelly Narsing Rao. Aged 45 years, Occ: Housewife, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.45)
5. Attelly Bhargav S/o Late Attelly Narsing Rao. Aged 21 years, Occ: Student, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.46)
6. Attelly Sirisha D/o Late Attelly Narsing Rao. Aged 19 years, Occ: Student, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.47)
... Respondents/proposed Defendant No.42 to 47

WHEREAS the Petitioner/plaintiff has filed the above suit for Partition and Separate Possession in respect of the Suit Schedule Property and above I.A under Order XXII rule 4 r/w section 151 of C.P.C against you and others, and as you evading service of above I.A Notices addressed to you. Therefore, please take notice that I.A No. 170 of 2019 in O.S.No.576 of 2015 is now stands posted to 21/11/2022 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.
(By order OF THE COURT)
T. SHIVA KUMAR
Advocate
Off : Flat No. 105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Besaid Medchal Court Complex, Medchal-Municipaty, Medchal, Malkajgiri.

I.A. NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
I.A No. 171 of 2019
IN
O.S.No.576 of 2015
Between:
Bucchammagari Janabai ... Petitioner/Plaintiff
And
Durgam Venkataswamy and others ... Respondents/Defendants
To
1. Bandi Balamani W/o Shekar Goud, Aged 51 years, Occ: Housewife, R/o 1-22/1, Girmapur village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.42)
2. R. Aruna W/o R. Ramulu, Aged 45 years, Occ: Housewife, R/o 1-11-293/2, Baghavanthapur, Prakash Nagar, Begumpet, Hyderabad. (Respondent No.43)
3. Attelly Venkatesh S/o Late Balraj. Aged 40 years, Occ: Agriculture, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.44)
4. Attelly Varamma W/o Late Attelly Narsing Rao. Aged 45 years, Occ: Housewife, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.45)
5. Attelly Bhargav S/o Late Attelly Narsing Rao. Aged 21 years, Occ: Student, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.46)
6. Attelly Sirisha D/o Late Attelly Narsing Rao. Aged 19 years, Occ: Student, R/o 1-96, Kandlakoi Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. (Respondent No.47)
... Respondents/proposed Defendant No.42 to 47

WHEREAS the Petitioner/plaintiff has filed the above suit for Partition and Separate Possession in respect of the Suit Schedule Property and above I.A under Section 5 of Limitation Act r/w section 151 of C.P.C against you and others, and as you evading service of above I.A Notices in the above suit addressed to you. Therefore, please take notice that I.A No. 171 of 2019 in O.S.No.576 of 2015 is now stands posted to 21/11/2022 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.
(By order OF THE COURT)
T. SHIVA KUMAR
Advocate
Off : Flat No. 105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Besaid Medchal Court Complex, Medchal-Municipaty, Medchal, Malkajgiri.

I.A. NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
I.A No. 168 of 2019
IN
O.S.No.576 of 2015
Between:
Bucchammagari Janabai ... Petitioner/Plaintiff
And
Durgam Venkataswamy and others ... Respondents/Defendants
To
1. Yenagandla Krishna Goud S/o Late Y.Dasharatha, Aged 45 years, Occ: Pvt. Employee, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad. (Respondent No.35)
2. Yenagandla Srinivas Goud S/o Late Y.Dasharatha,Aged 43 years, Occ: Pvt. Employee, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad. (Respondent No.36)
3. Yenagandla Renuka W/o Late Y. Prasad Goud.Aged 32 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawaher nagar, Earragadda, Hyderabad. (Respondent No.37)
4. Yenagandla Vikas S/o Late Y. Prasad Goud. Aged 8 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawaher nagar, Earragadda, Hyderabad. (Respondent No.38)
Rep. by his mother Yenagandla Renuka W/o Late Y. Prasad Goud. Aged 32 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad.
5. Yenagandla Swetha W/o Late Y. Devender Goud. Aged 37 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawaher nagar, Earragadda, Hyderabad. (Respondent No.39)
6.Yenagandla Vishal S/o Late Y. Devender Goud. Aged 8 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawaher nagar, Earragadda, Hyderabad. (Respondent No.40)
7.Yenagandla Vyshali D/o Late Y. Devender Goud. Aged 6 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawaher nagar, Earragadda, Hyderabad. (Respondent No.41)
Respondent No.40 & 41Rep. by their mother Yenagandla Swetha W/o Late Y. Devender Goud. Aged 37 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawaher nagar, Earragadda, Hyderabad.
... Respondents/Proposed Defendants 35 to 41

WHEREAS the Petitioner/plaintiff has filed the above suit for Partition and Separate Possession in respect of the Suit Schedule Property and above I.A under Section 5 of Limitation Act r/w section 151 of C.P.C against you and others, and as you evading service of above I.A Notices addressed to you. Therefore, please take notice that I.A No. 168 of 2019 in O.S.No.576 of 2015 is now stands posted to 21/11/2022 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.
(By order OF THE COURT)
T. SHIVA KUMAR
Advocate
Off : Flat No. 105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Besaid Medchal Court Complex, Medchal-Municipaty, Medchal, Malkajgiri.

I.A. NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: MEDCHAL
I.A No. 169 of 2019
IN
O.S.No.576 of 2015
Between:
Bucchammagari Janabai ... Petitioner/Plaintiff
And
Durgam Venkataswamy and others ... Respondents/Defendants
To
1. Yenagandla Krishna Goud S/o Late Y.Dasharatha, Aged 45 years, Occ: Pvt. Employee, R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.35)
2. Yenagandla Srinivas Goud S/o Late Y.Dasharatha,Aged 43 years, Occ: Pvt. Employee, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad. (Respondent No.36)
3. Yenagandla Renuka W/o Late Y. Prasad Goud.Aged 32 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.37)
4. Yenagandla Vikas S/o Late Y. Prasad Goud. Aged 8 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.38)
Rep. by his mother Yenagandla Renuka W/o Late Y. Prasad Goud. Aged 32 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad.
5. Yenagandla Swetha W/o Late Y. Devender Goud. Aged 37 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.39)
6.Yenagandla Vishal S/o Late Y. Devender Goud. Aged 8 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawahar nagar, Earragadda, Hyderabad. (Respondent No.40)
7.Yenagandla Vyshali D/o Late Y. Devender Goud. Aged 6 years, Occ: Student, R/o 8-3-228-1280, Jawaher nagar, Earragadda, Hyderabad. (Respondent No.41)
Respondent No.40 & 41Rep. by their mother Yenagandla Swetha W/o Late Y. Devender Goud. Aged 37 years, Occ: Housewife, R/o 8-3-228-1280, Jawahernagar, Earragadda, Hyderabad.
... Respondents/Proposed Defendants 35 to 41

WHEREAS the Petitioner/plaintiff has filed the above suit for Partition and Separate Possession in respect of the Suit Schedule Property and above I.A under Order XXII rule 4 r/w section 151 of C.P.C is filed against you and others, and as you evading service of above I.A Notices addressed to you. Therefore, please take notice that I.A No. 169 of 2019 in O.S.No.576 of 2015 is now stands posted to 21/11/2022 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.
(By order OF THE COURT)
T. SHIVA KUMAR
Advocate
Off : Flat No. 105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Besaid Medchal Court Complex, Medchal-Municipaty, Medchal, Malkajgiri.

మతోన్మాద బిజెపికి బుద్ధి చెప్పిన ప్రజలు

- గవర్నర్ వ్యవస్థను కమ్యూనిస్టులు ఎప్పుడో వ్యతిరేకించారు • మునుగోడు ఫలితం కోసం యావత్తు దేశం ఎదురు చూసింది
- రాష్ట్రానికి మోడీ ఎందుకు వస్తున్నారు..? • ఎప్పుడో ప్రారంభమైన ఫ్యాక్టరీని మళ్లీ ప్రారంభిస్తారా..
- రాష్ట్రంలో గవర్నర్ బిజెపికి వత్తాసుగా పనిచేస్తున్నారు • సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"మునుగోడు ఎన్నికల ఫలితం కోసం రాష్ట్రమే కాకుండా యావత్తు దేశం ఎదురు చూసింది.. ఈ ఫలితంతో మతోన్మాద బిజెపికి బుద్ధి చెప్పే విధంగా ప్రజలు తీర్పు ఇచ్చారు.. 12న రాష్ట్రానికి మోడీ ఎందుకు వస్తున్నారు..? ఎప్పుడో ప్రారంభమై ఉత్పత్తి జరుగుతున్న ఫ్యాక్టరీని కొత్తగా ప్రారంభించేదేముంది.. గవర్నర్ బిజెపికి వత్తాసుగా మాట్లాడుతున్నారు.. గవర్నర్ వ్యవస్థను కమ్యూనిస్టులు ఎప్పుడో వ్యతిరేకించారు" అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో బుధవారం సిపిఎం మునుగోడు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడారు.

అవకాశవాదంతో అవినీతి భాగోతంతో ముందుకు వచ్చిన రాజగోపాల్ రెడ్డిని ప్రజలు తన్నితరిమే విధంగా ఉప ఎన్నికల్లో తీర్పు ఇచ్చారన్నారు. బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా ఇచ్చిన ఈ తీర్పు ఈ ఎన్నికల వరకే కాకుండా ఎన్నికల అనంతరమూ కొనసాగాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రజల్లోకి ఎక్కిస్తున్న మతోన్మాద భావజాలాలను.. ప్రజల నుంచి బయటకు తీసుకొచ్చే వరకు నిరంతరాయంగాఉద్యమాలు జరపాల్సిన అవసరం ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు నష్టం కలిగించే విధంగా ధరల పెరుగుదల, ఆర్థిక కుంభకోణాలు చేస్తూ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నదని ఆవేదన

జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతున్న తమ్మినేని

వ్యక్తం చేశారు. కొట్లాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తోందని, వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తోందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం, సిపిఐతో కలిసి రాబోయే కాలంలో పోరాడేందుకు సీఎం కేసీఆర్ కార్యాచరణ సిద్ధం చేస్తున్నారని తెలిపారు.

"ఈనెల 12న తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు వస్తున్నారో తెలుసా..? రామగుండంలో నిర్మించిన ఎరువుల కర్మాగారాన్ని ప్రారంభించడానికి కాదు.. అది గత సంవత్సరమే ప్రారంభమై వేల టన్నుల ఎరువుల ఉత్పత్తి చేస్తోంది.. అంతేకాదు రూ.87 కోట్ల లాభం వచ్చిన ఫ్యాక్టరీని ఇప్పుడు మోడీ వచ్చి ప్రారంభించేది ఏముంది" అని ప్రశ్నించారు. కేవలం బిజెపి మునుగోడులో గెలుస్తామని అంచనాలు వేసుకొని ప్లాన్ చేసుకున్న ప్రోగ్రామ్ అని చెప్పారు. మోడీ పర్యటనపై నిరసన తెలియజేయనున్నట్టు తెలిపారు. కాషాయమూకలకు, మతోన్మాద ఎజెండాకు తెలంగాణ రాష్ట్రంలో చోటు లేదని మునుగోడు ప్రజలు స్పష్టంగా తీర్పు ఇచ్చారన్నారు. దేశంలో ఇతర రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలగొట్టేందుకు బిజెపి వేలాది కోట్ల రూపాయలతో కుట్ర పన్నుతోందన్నారు. అదే తరహాలో ఇప్పటి వరకు తొమ్మిది రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలగొట్టిందని చెప్పారు. ఆ దుర్బుద్ధితోనే ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోనూ నలుగురు ఎమ్మెల్యేలను వందల కోట్లతో కొనుగోలు చేసేందుకు కుట్ర చేసిందని, దాన్ని రాష్ట్ర పోలీసులు తిప్పి కొట్టారని తెలిపారు. కేరళలో కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకూ ఎన్నో కుట్రలు చేసిందన్నారు. తెలంగాణలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పనితీరు బాలేదన్నారు. గవర్నర్ వ్యవస్థను కమ్యూనిస్టులు ఎప్పుడో వ్యతిరేకించారని, ఈ దేశానికి గవర్నర్ వ్యవస్థ అవసరం లేదని చెప్పారు.

మునుగోడులో బిజెపి కుట్రలు భగ్నం
చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి

రాష్ట్రంలో ఎలాగైనా పాగా వేసేందుకు మునుగోడుకు ఉప ఎన్నిక తెచ్చిన బిజెపి కుట్రలను ప్రజలు భగ్నం చేశారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిజెపితో ఇక ప్రమాదం లేదని నిర్లక్ష్యంగా ఉండొద్దని, ఇటీవల మునుగోడు ఉప ఎన్నిక సమయంలో కనపడకుండానే వందల మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఇక్కడ తిష్టవేశారని చెప్పారు. టిఆర్ఎస్ గెలిస్తే రజాకార్ల కాలం మళ్లీ వస్తుందని తప్పుడు ప్రచారం చేశారని తెలిపారు. ఇలాంటి ప్రచారాలతో ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, దోనూరి నర్సిరెడ్డి, ఎండి హాషం, పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గంగుల కమలాకర్ ఇంట్లో ఇడి, ఐటి సోదాలు

- కరీంనగర్‌లోని మంత్రి ఇంటి తాళాలు పగలగొట్టి తనిఖీలు
- పలు గ్రానైట్ కంపెనీల యజమానుల ఇళ్లల్లో కూడా...
- ఏకకాలంలో హైదరాబాద్, కరీంనగర్ కేంద్రంగా 30 బృందాలు దాడులు
- ఖమ్మం ఆస్పత్రుల్లో ఐటి దాడులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కరీంనగర్, ఖమ్మ జిల్లాల్లో ఐటి, ఇడి సోదాలు ఒక్కసారిగా సంచలనంగా మారాయి. సుమారు 30 బృందాలు వివిధ సంస్థల కార్యాలయాల్లో ఏకకాలంలో బుధవారం సోదాలు నిర్వహించాయి. హైదరాబాద్, కరీంనగర్ గ్రానైట్ వ్యాపార సంస్థలపై సాగిన ఈ దాడుల్లో ప్రజాప్రతినిధులు, పలువురు నాయకుల ప్రమేయంపైనా విచారణ చేసినట్టుగా తెలుస్తోంది. జిల్లాలోని గ్రానైట్ వ్యాపారంపై స్థానిక ఎంపి బండి సంజయ్ ఫిర్యాదు నేపథ్యంలో గతంలోనే సోదాలు నిర్వహించిన ఐటి, ఇడి సంస్థలు అంతగా విచారణ చేపట్టకుండా వెనక్కివెళ్లాయి. తాజాగా హైదరాబాద్‌కు చెందిన శేఖర్‌రావు అనే వ్యక్తి ఫిర్యాదుతో మరోసారి ఈ సోదాలు చేస్తున్నట్టు సమాచారం. ఏదేమైనా ఈ సోదాలు జరుగుతున్న సమయంలో ఆ గ్రానైట్ వ్యాపారంలో భాగస్వామిగా ఉన్న మంత్రి గంగుల కమలాకర్ దుబాయ్ టూర్‌లో ఉండటం గమనార్హం. దాంతో ఆయన ఇంటి తాళాలు పగులగొట్టి సోదాలు చేశారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గ్రానైట్ వ్యాపారానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ముఖ్యంగా జిల్లా నుంచి వెళ్లిన పెద్ద బండరాళ్లను కాకినాడ, కృష్ణపట్నం, చెన్నై, విశాఖపట్నం పోర్టుల నుంచి వివిధ దేశాలకు ఎగుమతి చేస్తుంటారు. ఈ సమయంలో పలు సంస్థలు తరలించిన రాయి పరిమాణాన్ని తక్కువ కొలతలు తీసి అక్రమాలకు పాల్పడ్డారని అప్పట్లో ఫిర్యాదులున్నాయి. ఆ రాయి ఎగుమతుల్లో డొల్లతనం 2013లో విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో బయటపడింది. ఆ సందర్భంలో ఆయా గ్రానైట్ సంస్థలకు రూ.124.94కోట్ల జరిమానా విధించారు. అయితే, ఈ ఫెనాల్టీని ఐదింతలుగా రూ.749 కోట్లు చెల్లించాలని ఆదేశించారు. ఈ క్రమంలో కొందరు గ్రానైట్ సంస్థల యజమానులు కోర్టుకు వెళ్లి కొంత ఫెనాల్టీ చెల్లించారు. మరికొందరు రూపాయి కట్టకుండా కాలయాపన చేస్తూ వచ్చారు. కరీంనగర్ ఎంపిగా ఎన్నికైన బండి సంజయ్ ఈ ఫెనాల్టీపై ఇడికి ఫిర్యాదు చేశారు. అయితే, ఈ వ్యవహారంపై రోజుల వ్యవధిలోనే హడావిడి చేసి విచారణ మధ్యలోనే ఆగిపోయింది. ఈ వ్యవహారంలో స్థానిక ఎంపికి పెద్దమొత్తంలో ముడుపులు అందాయన్న వార్తలు గుప్పుమన్నాయి. ఏకంగా సంజయ్ పార్టీలోని కొందరు పెద్దలే ఈ విషయమై నిజమేనంటూ అక్కడక్కడా మాట్లాడటం గమనార్హం. ఏదేమైనా గతంలోనే గ్రానైట్ వ్యాపార వ్యవహారంపై కొంత కదలిక కనిపించి దర్యాప్తు ముందుకు సాగకుండా పోయింది. ప్రస్తుతం హైదరాబాద్‌కు చెందిన శేఖర్‌రావు ఫిర్యాదుతో మరోసారి ఐటి, ఇడి సంస్థలు సోదాలకు దిగాయి.

హైదరాబాద్, కరీంనగర్ కేంద్రంగా ఉన్న గ్రానైట్ సంస్థల కార్యాలయాల్లో బుధవారం ఏకకాలంలో దాడులకు దిగాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కమాన్‌దగ్గర అరవింద్ వ్యాస్, మంకమ్మతోటలోని శ్వేతాగ్రానైట్స్, కరీంనగర్ శాస్త్రీ రోడ్డులోని గ్రానైట్ వ్యాపారి పాగన్ వాలియా ఇంట్లోనూ సోదాలు ముమ్మరంగా సాగాయి. హైదరాబాద్‌లో కూడా వీరికి చెందిన కార్యాలయాల్లో సోదాలు చేశారు. ఈ సోదాలపై స్థానిక పోలీసులకు సమాచారం లేకపోవడం, ఇడీ అధికారులు సైతం దీనిపై ఎలాంటి సమాచారమూ మీడియాకు ఇవ్వకుండా ఇంకా విచారణ చేస్తున్నారు.

ఖమ్మంలో ఐటి అలజడి...

ఖమ్మంలో బుధవారం ఆదాయ పన్నుశాఖ (ఐటి) అధికారుల దాడులు కలకలం రేపాయి. ఉదయం పది గంటల సమయంలో నగరంలోకి ప్రవేశించిన ఐటి అధికారులు ఆస్పత్రులపై దృష్టి కేంద్రీకరించారు. ఖమ్మం వైరా రోడ్డులోని బిలీఫ్ హాస్పిటల్ నుంచి మొదలైన ఈ దాడులు రోహిత్ టెస్టు ట్యూబ్ బేబీ సెంటర్, బాలాజీనగర్‌లోని శ్రీరాం కిడ్నీ సెంటర్, పెవిలియన్‌గ్రౌండ్ సమీపంలోని జీవన్ హాస్పిటల్స్‌పై కొనసాగాయి. బిలీఫ్ ఆస్పత్రిలోకి ఉదయం వెళ్లిన ఐటీ అధికారులు రాత్రి ఏడు గంటల వరకూ సోదాలు నిర్వహించారు. బిలీఫ్ ఆస్పత్రి నిర్వాహకులకే చెందిన రోహిత్ టెస్టు ట్యూబ్ బేబీ సెంటర్‌లో కొందరు తనిఖీలు చేపట్టారు. ఐటి అధికారుల సమాచారంతో అప్రమత్తమైన బిలీఫ్ ఆస్పత్రి నిర్వాహకులు ముఖ్యమైన ఫైల్స్, హార్డ్‌డిస్క్‌లను దొడ్డిదారిలో వెనుక భాగం నుంచి తరలించడం మీడియా కంటపడింది. వీటిని ఆస్పత్రి పిఆర్వో ఇంటికి తరలించినట్టు సమాచారం. సంతాన సాఫల్య కేంద్రం, ఆపరేషన్ లేకుండా కాన్పుల పేరుతో రూ.లక్షలు వసూలు చేస్తున్న బిలీఫ్ ఆస్పత్రిపై ఇప్పటికే భారీగా ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోనే ఐటీ అధికారులు ఈ ఆస్పత్రిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించినట్టు తెలుస్తోంది. మునుగోడు ఎన్నికలకూ ఈ ఆస్పత్రి నుంచి కొంత నగదు సర్దుబాటు చేసినట్టు ఆరోపణలున్నాయి. శ్రీరాం కిడ్నీ సెంటర్, జీవన్ హాస్పిటల్‌లోనూ ఐటీ దాడులు కొనసాగినా రెండు, మూడు గంటల్లో ముగిశాయి. కానీ బిలీఫ్ ఆస్పత్రిలో దాదాపు తొమ్మిది గంటలు ఐటి అధికారులు సోదాలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇక్కడికి వచ్చిన ఆదాయ పన్ను శాఖ అధికారులు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారుగా భావిస్తున్నారు.

నా ఫోన్ ట్యాప్ అవుతోంది

- రాష్ట్రంలో అప్రజాస్వామిక విధానం: గవర్నర్ తమిళి సై

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారని రాష్ట్ర గవర్నర్ తమిళి సై అనుమానం వ్యక్తం చేశారు. తుషార్ ఫోన్ చేసి దీపావళి శుభాకాంక్షలు చెబితే ఆయన నాతో ఏదో మాట్లాడినట్లు ఎలా చెబుతారని గవర్నర్ ప్రశ్నించారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో బుధవారం గవర్నర్ విలేకరులతో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులపై సందేహాలు నివృత్తి చేసుకోవాల్సిన అవసరముందని, అందుకే సమయం తీసుకున్నానని చెప్పారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వానికి సూచించినా పట్టించుకోలేదన్నారు. వర్సిటీల ఉమ్మడి నియామక బోర్డుపై నాకు సందేహాలు ఉన్నాయని తెలిపారు. ఎనిమిదేళ్లుగా విసిలను నియమించకపోతే ఆందోళన చేయనివారు.. ఒక నెల నావద్ద ఆగిపోగానే ఎందుకు ఆందోళన చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో తన పర్యటనల్లో ప్రొటోకాల్ పాటించని కలెక్టర్లు, ఎస్‌పిలపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పాలని కోరారు. రాజ్‌భవన్ గౌరవాన్ని దిగజార్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.ఖైదీల విడుదలలో హోంశాఖ విధానాలను పాటించలేదని తెలిపారు. రాజ్‌భవన్ ముందు ఆందోళన చేస్తామని ప్రకటించిన వారి వెనుక ఎవరున్నారని గవర్నర్ ప్రశ్నించారు. ఏవిషయం పైనైనా ఎంతమంది వచ్చినా చర్చకు సిద్ధంగా ఉన్నానని గవర్నర్ పేర్కొన్నారు.

వయోవృద్ధులకు అండగా 'అన్వయా నిశ్చింత్'

- ప్రారంభించిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

వయోవృద్ధులకు సంపూర్ణ సేవలు అందించేందుకు ఏర్పాటైన 'అన్వయా నిశ్చింత్' కార్పొరేట్ సంస్థ లక్ష్యాలను చేరుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఐటి శాఖల ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్ ఆకాంక్షించారు. దేశంలోనే సరికొత్త ఆలోచనతో ఈ సంస్థ ఏర్పాటైందనీ, అవసరాలకు సాంకేతికతను జోడించి సేవలు అందించడం ఈ సంస్థ ప్రత్యేకత అని చెప్పారు. బుధవారం జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36లో మెట్రో పిల్లర్ 1775 వద్ద అన్వయా నిశ్చింత్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. 'అన్వయ' సంస్థ ఇప్పటికే దేశంలోని పలు పట్టణాల్లో సేవలు అందిస్తోందని, దానికి కొనసాగింపుగానే 'అన్వయా నిశ్చింత్' ఏర్పాటైందని తెలిపారు. ఒంటరిగా ఇళ్లలో నివాసం ఉండే వయో వృద్ధుల మనోల్లాసానికి అవసరమైన మానవ సంబంధాలను ఈ సంస్థ అందిస్తుందన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల శ్రమ, శ్రద్ధ, సేవాభావాన్ని అభినందించారు. సంస్థ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ 24 గంటల కేర్ కోఆర్డినేటర్లు, శిక్షణ పొందిన కేర్ మేనేజర్ల బృందం వయోవృద్ధుల సేవల కోసం అందుబాటులో ఉంటుందన్నారు. ముంబయి, హైదరాబాద్, బెంగుళూరు నగరాలు సహా 25 పట్టణాల్లో సేవలు అందిస్తున్నామనీ, 2025 నాటికి వంద పట్టణాలకు విస్తరించి, లక్షమంది సభ్యులకు చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మూడు రకాల ప్యాకేజీల్లో వయో వృద్ధులకు సేవలు అందిస్తున్నామన్నారు. ఉద్యోగ, ఉపాధి అవసరాల రీత్యా రక్తసంబంధీకులు వయో వృద్ధులకు దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు, ఆ ప్రభావం వారి పనులపై పడుతోందని, తమ వంటి ప్రొఫెషనల్స్ అందుబాటులో ఉంటే వారి వృత్తుల్లో మరింత రాణించగలుగుతారని తెలిపారు. వృద్ధుల ఆర్థిక అంశాల్లోనూ సహాయ సహకారాలు రీయింబర్స్‌మెంట్ రూపంలో చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా 'అన్వయా నిశ్చింత్' వెబ్‌సైట్‌ను జయేష్‌రంజన్ ప్రారంభించారు. కార్యక్రమంలో సినీ నటుడు, నిర్మాత సందీప్ కిషన్, అన్వయా ఎడ్వయిజరీ బోర్డు సభ్యులు శక్తిసాగర్, అన్వయా కిన్‌కేర్ ప్రయివేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకురాలు దీపికారెడ్డి, స్ట్రాటజీ అండ్ గ్రోత్ విభాగాధిపతి ప్రశాంత్ పట్నాక్ పాల్గొన్నారు.

సర్కార్ తోట సర్వేను అడ్డుకున్న గ్రామస్తులు

- పోలీసులకు, స్థానికులకు మధ్య తోపులాట
- గ్రామస్తుల తీవ్ర ప్రతిఘటనతో వెనుదిరిగిన అధికారులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిజాం జాగీర్దార్‌కు చెందిన 20 ఎకరాల భూమిని అక్రమంగా వారసులను సృష్టించి అమ్మేశారు. కాలం గడిచిన కొద్దీ ఆ భూమి చేతులు మారుతోంది. 25 ఏండ్లుగా భూమి కోసం గ్రామస్తులు పోరాటం చేస్తున్నారు. బుధవారం ఆ భూమిని సర్వే చేయడానికి రెవెన్యూ అధికారులు పోలీసు బలగాలతో సర్కార్ తోట భూమి వద్దకు చేరుకున్నారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకొని సర్వే పనులను అడ్డుకున్నారు. సిఐ కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసు బెటాలియన్ సర్వే నిర్వహించడానికి వచ్చినప్పటికీ ప్రజలు వెనుకడుగు వేయలేదు. పోలీసులు, ప్రజలకు మధ్య తోపులాట జరిగి తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. గ్రామస్తులంతా ఏకతాటిపై నిలబడి సర్వేను అడ్డుకోవడంతో రెవెన్యూ అధికారులు, పోలీసులు చేసేదేమీలేక వినుదిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. రాయపోల్ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 720లో 15 ఎకరాల 20 గుంటలు, సర్వే నంబర్ 1391లో ఐదెకరాల భూమి ప్రస్తుతం మాధవచారి అనే ప్రయివేటు వ్యక్తిపై రిజిస్ట్రేషన్ అయి ఉందన్నారు. చట్టం ప్రకారం అతడు పట్టాదారుగా కొనసాగుతున్నాడని తెలిపారు. అతను మరో వ్యక్తి జలంధర్‌రెడ్డికి ఆ భూమిని

పోలీసులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

అమ్ముకున్నాడన్నారు. వివాదాస్పదమైన ఐదెకరాల భూమిని జలంధర్‌రెడ్డి ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం ఇస్తున్నట్టుగా గవర్నర్ పేరు మీద గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసి ఆ పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారని చెప్పారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు స్థలం లేనందున ఐదెకరాల భూమిని ఉచితంగా ఇస్తున్నట్టు జలంధర్‌రెడ్డి ప్రకటించుకున్నారని తెలిపారు. గతంలో గ్రామస్తులకు ముందు కొనుగోలు చేసిన భూ యజమాని ఏడెకరాలు రాసి ఇచ్చారన్నారు. ఇప్పుడు ఏడెకరాల భూమి, ప్రభుత్వ కార్యాలయల కోసం గవర్నర్ పేరుమీద రిజిస్ట్రేషన్ చేసిన ఐదెకరాలు మొత్తం 12 ఎకరాలు ఇచ్చిన తర్వాతనే సర్వే నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. నిజాం పాలన, జాగీర్దార్ వ్యవస్థ ముగిసిన తర్వాత ఆ భూమి గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతోందన్నారు. ఆ భూమిలోని మామిడి తోట, చింత తోట పండ్లను గ్రామస్తులే అనుభవించారన్నారు. భూమికి సంబంధించిన శిస్తు, పన్నులు మాత్రం గ్రామ పంచాయతీ తరపున చెల్లిస్తున్నారని తెలిపారు. ఆ భూమిలో గ్రామస్తులు కష్టపడి పనిచేసి మొక్కలను నాటి చెట్లుగా పెంచారన్నారు. నిజాం జాగీర్దార్‌కు వెట్టిచాకిరీ చేస్తూ భూమిని కాపాడుకుంటూ వచ్చామన్నారు. కొందరు అక్రమార్కులు జాగీర్దార్ మరణాంతరం వారికి వారసులు లేకున్నా అక్రమంగా వారసులను సృష్టించి వారి పేరు మీదు కాగితాలను సృష్టించి ప్రయివేటు వ్యక్తులకు విక్రయించారని తెలిపారు. 2004 నుంచి ఆ భూమి కోసం గ్రామస్తుందరం పోరాడుతుంటే.. అక్రమంగా కొనుగోలు చేసిన ప్రయివేటు వ్యక్తి కోర్టును ఆశ్రయించి తమపైనే కేసులు నమోదు చేయించాడన్నారు. ఆ భూమిని ఎంత మందికి విక్రయించాలని చూసినా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఎన్ని రోజులకైనా సర్కార్ తోట భూమి గ్రామస్తులకే చెందుతుందని తెలిపారు.

అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా కోహెడ మార్కెట్ : మంత్రి నిరంజన్ రెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా కోహెడ మార్కెట్‌ను నిర్మించబోతున్నట్టు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చెప్పారు. 199.13 ఎకరాల్లో ఆరు లక్షల చదరపు అడుగుల్లో కోహెడ గ్లోబల్ గ్రీన్ మార్కెట్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. హైదరాబాద్‌లోని మంత్రుల సముదాయంలో ఇదే అంశంపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి ఆహ్వానం మేరకు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ స్టేట్ అగ్రికల్చర్ బోర్డు ఎండీ జగ్వీర్ సింగ్ యాదవ్ పలు సూచనలు చేసినట్టు పేర్కొన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు, ఎస్ఈ రాధాకష్ణమూర్తి, కన్సల్టెంట్ ఉమామహేశ్వరరావు, ప్రాంతీయ ఉప సంచాలకులు పద్మ హర్ష, స్పెషల్ గ్రేడ్ సెక్రెటరీ చిలుక నర్సింహారెడ్డి, డిఇఇ రవీందర్ ఉన్నారు.

నోట్ల రద్దు అనాలోచిత చర్య అని రుజువైంది

- పిసిసి అధికార ప్రతినిధి కృష్ణ తేజ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ప్రధాని మోడీ ఆకస్మికంగా నోట్లు రద్దు చేయడం అనాలోచిత చర్య అని ఈ ఆరేళ్లలో రుజువైందని పిసిసి అధికార ప్రతినిధి కృష్ణతేజ ఎద్దేవా చేశారు. నోట్లను రద్దు చేసి ఆరేండ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నోట్ల రద్దుతో కేంద్రం ఆశించిన లక్ష్యం నెరవేరకపోగా దేశానికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందనీ, ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైందని పేర్కొన్నారు. చిరువ్యాపారులకు బాగా నష్టపోయారనీ, అనేక రంగారల్లో యువత కొలువులు కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. బ్యాంకుల్లో రుణం తీసుకుని లక్షల కోట్ల రూపాయలు ఎగ్గొట్టిన ఆర్థిక నేరగాళ్లు ఇతర దేశాల్లో దర్జాగా ఎంజాయ్ చేస్తున్నారని విమర్శించారు. ఆయిల్, బంగారం, రియల్ ఎస్టేట్, టెలికాం, ఫార్మా, వినోదం, క్రీడా, వాణిజ్య, వ్యాపార రంగాల్లో భారీగా నల్లధనం చేతులు మారిందని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం వల్ల ఏం సాధించారనేది ఈ దేశానికి చెప్పాల్సిన అవసరముందని ఆయన డిమాండ్ చేశారు.

హామీలేమి అమలు కాలేదు తీసుకున్న చర్యలేంటో ప్రకటించాలి

- ప్రధాని మోడీకి బుద్ధిజీవుల లేఖ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

గతంలో రాష్ట్రాన్ని పర్యటించిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన హామీలేవి అమలు కాలేదని రాష్ట్ర బుద్ధిజీవులు విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్లు రమా మేల్కొటే, గట్టు సత్యనారాయణ, ఎం చెన్న బసవయ్య, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వి క్రిష్ణ, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సిహెచ్, దినేష్, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, జూపాక సుభద్ర, ప్రొఫెసర్ అయిలయ్య, కాకతీయ యూనివర్సిటీ డాక్టర్ టి శాస్త్రి, రచయిత డాక్టర్ పసునూరి రవీందర్, ఆర్థికవేత్త డి పాపారావు తదితరులతో కూడిన 64 మంది పిఎంకు బహిరంగ లేఖ రాశారు. హామీలను మరోసారి గుర్తు చేయడం వల్ల వాటి అమలు పట్ల తీసుకున్న చర్యలేంటో ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడి ఎనిమిదేళ్లు గడుస్తున్నా బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటు, పారిశ్రామిక రాయితీలు చెల్లింపు తదితర విభజన హామీలు అమలు కాలేదని తెలిపారు. కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పించే అవకాశమున్న ఐటిఐఆర్ ప్రాజెక్టును రద్దు చేసి రాష్ట్రానికి అన్యాయం చేశారని విమర్శించారు. దేశవ్యాప్తంగా 22 సాఫ్ట్ వేర్ పార్కులు, 157 మెడికల్ కళాశాలలు, 16 ఐఐఎం, 87 నవోదయ పాఠశాలలు, 12 ఐసిఆర్, ట్రిపుల్ ఐటీలు మంజూరు చేసి తెలంగాణకు మొండిచేయి చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. లౌకికదేశం మతోన్మాద రాజ్యాంగ మారుస్తున్నారనీ, మీడియా, కేంద్ర దర్యాప్తు సంస్థలు, సైనిక దళాలను రాజకీయ స్వప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని విమర్శించారు. విద్యుత్ సంస్కరణల పేరుతో రైతు మెడలపై మోటార్లకు మీటర్ల కత్తి వేలాడదీసి వ్యవసాయాన్ని సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలను దెబ్బతీసి కార్పొరేట్లకు లక్షల కోట్లు దోచి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు రేట్లు తగ్గినా పెట్రోల్ ధరలు పెంచడంతో నిత్యావసర ధరలు పెరిగి సామాన్యుడి బతుకు దుర్భరంగా మారిందని తెలిపారు. ధాన్యం కొనడంలో నిర్లక్ష్య ధోరణి రైతులను కష్టనష్టాలకు గురి చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థలన్నింటినీ ప్రయివేటీకరించి బడుగు, బలహీన వర్గాల భవిష్యత్తును కాలరాశారని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన హామీలను నెరవేర్చాలనీ, ఐటిఐఆర్‌ను పునరుద్ధరించాలనీ, సాఫ్ట్‌వేర్ పార్కును కేటాయించాలని తదితర డిమాండ్లు చేశారు.

అడ్డగోలుగా కార్మిక సంక్షేమ వెల్ఫేర్ బోర్డు నిధుల దారి మళ్లింపు

- సిడబ్ల్యూఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు సుఖ్‌బీర్‌సింగ్, సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు ఎం సాయిబాబు
- ముగిసిన బిసిడబ్ల్యూఎఫ్ఐ రాష్ట్ర మూడవ మహాసభ
- నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఎస్ రామ్మోహన్, రత్నాకరం కోటంరాజు

సభలో మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కార్మికులు పనిచేసే సమయంలో జరిగే ప్రమాదాల నుంచి కార్మికులను ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రభుత్వం అడ్డగోలుగా దారిమళ్లిస్తుందని కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సిడబ్ల్యూఎఫ్ఐ) జాతీయ అధ్యక్షులు సుఖ్‌బీర్‌సింగ్, సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు ఎం సాయిబాబు విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రాజగోపాల్ ప్రాంగణంలో రెండు రోజులుగా బిసిడబ్ల్యుయు రాష్ట్ర అధ్యక్షులు వంగూరి రాములు అధ్యక్షతన జరిగిన బిసిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర మూడవ మహాసభ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలపై అనేక తీర్మానాలు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సుఖ్‌బీర్‌సింగ్, సాయిబాబు మాట్లాడారు. కరోనా సమయంలో వెల్ఫేర్ బోర్డు నిధులు వెయ్యి కోట్ల రూపాయలు సివిల్ సప్లైస్‌కి దారి మళ్లించారని అన్నారు. ఆ నిధులను వెంటనే తిరిగి కార్మికుల సంక్షేమ దృష్ట్యా వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ కార్మికులను విస్మరిస్తున్నాయన్నారు. పెట్టుబడిదారుల లాభార్జన కోసం కార్మిక హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులు కనీసం ఇల్లు లేని దీనస్థితిలో ఉన్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన లక్ష మోటార్ సైకిల్స్ పంపిణీ చేయాలని తీర్మానించామన్నారు. ప్రస్తుతం కార్మిక రంగంలో భవన నిర్మాణ రంగం అత్యంత విస్తృతంగా విస్తరించిందని కొనియాడారు. నిర్మాణ రంగానికి అనుబంధంగా 56 వృత్తులు ఉన్నాయని, వాటికి సంఘాలు ఏర్పాటు చేసి భవన నిర్మాణ రంగ సంఘానికి అనుబంధంగా చేర్చాలని పిలుపునిచ్చారు. నేటి నుంచి బిసిడబ్ల్యుయులో యూనియన్‌కు బదులు ఫెడరేషన్ చేర్చి బీసీడబ్ల్యూఎఫ్‌గా పిలవాలని మహాసభలో తీర్మానించారు. మహాసభకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు, సిఐటియు నాయకులు మధు, ఆకులరాజు, కుంట ఉపేందర్, బానోతు శంకర్, తడబోయిన శ్రీశైలం, జయలక్ష్మి, జి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

61 మందితో నూతన కమిటీ ఎన్నిక

ఈ మహాసభ సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని 61 మందితో ఎన్నుకున్నారు. వారిలో అఫీస్‌బేరర్స్‌గా 21 మందిని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా ఎస్. రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోదం శ్రీనివాస్, కోశాధికారిగా ఎలుక సోమన్నగౌడ్ ఎన్నుకున్నారు.

నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టు

- ఆరుగురు నిందితులతో పాటు సర్టిఫికెట్లు కొన్న మరో ఆరుగురు అరెస్ట్
- వరంగల్ సిపి డాక్టర్ తరుణ్‌జోషి వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశంలో గుర్తింపు ఉన్న విశ్వ విద్యాలయాలకు సంబంధించి నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లను విక్రయిస్తున్న ముఠాకు చెందిన ఆరుగురు నిందితులతో పాటు సర్టిఫికెట్లను కొనుగోలు చేసిన మరో ఆరుగురుని టాస్క్‌ఫోర్స్, హసన్‌పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వివిధ విశ్వ విద్యాలయాలకు సంబంధించిన 88 నకిలీ సర్టిఫికెట్లు, తొమ్మిది నకిలీ సర్టిఫికెట్ల నమూనాలు, నాలుగు స్టాంపులు, హోలో గ్రామ్స్, 16 సెల్‌ఫోన్లు, ఒక కలర్ ప్రింటర్, సిపియు, రూ.5.37లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను బుధవారం వరంగల్ సిపి తరుణ్ జోషి మీడియాకు వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో ఆకుల రవి అవినాష్ ఆలియాస్ అజయ్(నర్సంపేట్ వరంగల్), లంకల శంకర్‌రావు(భద్రాద్రి కొత్తగూడెం), మీరా అక్తర్ ఆలీ బెగ్(హనుమకొండ), సుడిగ ఎల్లేష్ (జీడిమెట్ల-హైదరాబాద్), ముప్పురి పురుషోత్తం (రామంతపూర్-హైదరాబాద్) కామన ప్రీతం (హైదరాబాద్), ఐనఒలు సాయి శ్రవణ్ (సికింద్రాబాద్) కోటా అశోక్ (గుంటూరు) గండికోంట సందీప్ (నల్లగొండ) మనోజ్ సింగ్ (హైదరాబాద్), తల్లూరి సంప్రీత్(వనపర్తి), చిమరాల లక్ష్మి ప్రసాద్(వనపర్తి) ఉన్నారు. కాగా బట్ట సందీప్, మెండి విజయ్, సర్వేశ్ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఈ ముఠాలోని సభ్యులు సులువుగా డబ్బు సంపాదించుకోవాలని ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకొని నకిలీ సర్టిఫికెట్ల ముద్రణకు శ్రీకారం చుట్టారు. దేశంలో వివిధ విశ్వవిద్యాయాలకు సంబంధించి మూడేళ్ల గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లను రూ. లక్షకు, నాలుగేళ్ల ఇంజినీరింగ్, ఆపై చదువులకు సంబంధించిన సర్టిఫికెట్లకు రూ.లక్షన్నరకు విక్రయించేవారు. కాకతీయ యూనివర్సిటీకి సంబంధించి నకిలీ సర్టిఫికెట్లు పొందిన వ్యక్తుల వివరాలను ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితులు యూపీకి చెందిన సర్వేశ్ కెయు అధికార వెబ్‌సైట్ హ్యాక్ చేసి నకిలీ సర్టిఫికెట్లను నమోదు చేసేవారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన ఇంటర్మీడియట్ బోర్డుతో పాటు కాకతీయ, ఆంధ్ర, శ్రీవెంకటేశ్వర, నాగార్జున, శ్రీవెంకటేశ్వర దేవర్య యూనివర్సిటీలతో పాటు ఢిల్లీ విద్యాలయము, ఓపెన్ స్కూల్‌కు సంబంధించి ఇప్పటి వరకు 665కి పైగా వివిధ విద్యార్హతలకు సంబంధించిన నకిలీ సర్టిఫికెట్లను విక్రయించారు. వీటిని పొందిన 127 మందిని పోలీసులు ఇప్పటికే గుర్తించారు. వారినీ త్వరలో అరెస్ట్ చేస్తామని సిపి తెలిపారు.